ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి

- రైల్వే అర్బన్ డీఎస్పీ జావేద్, రూరల్ డీఎస్పీ కె.శ్రీనివాసరావు
- రూ.11లక్షల విలువ గల 110 మొబైల్స్ బాధితులకు అందజేత

బాధితులకు మొబైల్స్ అందజేసిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రైల్వే అర్బన్ డీఎస్పీ జావేద్

అడ్డగుట్ట, డిసెంబర్ 9: రైల్వే ప్రయాణికులు తమ వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రైల్వే డీఎస్పీ అర్బన్ ఎస్ఎన్ జావేద్, డీఎస్పీ రూరల్ కె.శ్రీనివాసరావు అన్నారు. రైల్వే ప్రయాణికులు పొగొట్టుకున్న, చోరీలకు గురైన సెల్‌ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి స్వాధీనం చేసుకొని, సోమవారం లాలాగూడలోని రైల్వే ఎస్పీ కార్యాలయంలో బాధితులకు అందజేశారు. విలేకరుల సమావేశంలో రైల్వే డీఎస్పీ జావేద్ మాట్లాడుతూ ప్రయాణికులు రైళ్లో ప్రయాణించే సమయంలో సెల్‌ఫోన్లు, వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. పొగొట్టుకున్న, చోరీకి గురైన ఫోన్లను గుర్తించేందుకు సీఈఐఆర్ పోర్టల్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. సెల్‌ఫోన్ మరిచిపోయినా, పొగొట్టుకున్న వెంటనే మీసేవా కేంద్రానికి వెళ్లి సీఈఐఆర్ పోర్టల్‌లో ఐఎంఈఐ నంబర్ ద్వారా ఫోన్‌ను బ్లాక్ చేయించాలని తెలిపారు. తద్వారా వీలైనంత త్వరగా రికవరీ చేసేందుకు ఆస్కారం ఉంటుందని పేర్కొన్నారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు సుమారు రూ.87లక్షల విలువ గల 870 సెల్‌ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు ఆయన తెలియజేశారు. ఇందులో భాగంగా సోమవారం రూ.11లక్షల విలువ గల 110 మొబైల్స్ బాధితులకు అందజేశామన్నారు. రైల్వే ఐజీ రమేశ్ నాయుడు, రైల్వే ఎస్పీ చందనా దీప్తి సమక్షంలో ఫోన్లు రికవరీ చేసినట్లు వెల్లడించారు. సమావేశంలో జీఆర్పీ ఇన్‌స్పెక్టర్లు ఆర్.ఎల్లప్ప, సాయి ఈశ్వర్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నాటి దీక్ష లేకపోతే.. తెలంగాణ లేదు

తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అమీర్‌పేట్, డిసెంబర్ 9: ఉద్యమ నేతగా కేసీఆర్ ఆమరణ దీక్ష చేయకపోతే తెలంగాణ ఉనికే ప్రమాదంలో పడేదని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గొలుసుల సత్యనారాయణ, గుడిగె శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. తన ప్రాణాలను పణంగా పెట్టి సాధించుకున్న తెలంగాణను ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు. తదనంతర పరిణామాల్లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా అంతే పట్టుదలతో నూతన రాష్ట్ర పునర్నిర్మాణ కార్యక్రమాలను చేపట్టి మౌలిక వసతుల కల్పన, వ్యవసాయం, ఐటీ, విద్యావైద్య, ఉపాధి రంగాల్లో దేశంలో ఏ రాష్ట్రం చూడని ప్రగతిని కేసీఆర్ చేసి చూపించారన్నారు. విజయ్ దివస్‌ను పురస్కరించుకొని అమీర్‌పేట్ సోనాబాయమ్మ ఆలయ సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి విజయ్ దివస్‌ను పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పొడుగు శ్రీనివాస్, సురేందర్‌గౌడ్, రాము, గోసు శ్రీను, కృష్ణ, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టత కోసం సమిష్టి కృషి

అడిక్‌మెట్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో జయసింహ

పార్టీ అడిక్‌మెట్ డివిజన్ కమిటీ సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ

ముషీరాబాద్, డిసెంబర్ 9: పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా కృషిచేయాలని బీఆర్ఎస్ యూత్ విభాగం నాయకుడు ముఠా జయసింహ కోరారు. సోమవారం సత్యానగర్ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన అడిక్‌మెట్ బీఆర్ఎస్ డివిజన్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లడంతోపాటు కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. పార్టీకి పూర్వ వైభవం రావడానికి సమిష్టిగా పనిచేయాలని కోరారు. అడిక్‌మెట్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బి.శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో పార్టీ పరిశీలకుడు ఎర్ర శ్రీనివాస్ గుప్త, ప్రేమ్‌కుమార్, సురేందర్, బొట్టు శ్రీనివాస్, ధర్మ, అబ్బు, రాజు, యాదగిరి, హమ్మద్, సత్యనారాయణ, లక్ష్మిపతి తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీటి నివారణకు చర్యలు

అడ్డగుట్ట, డిసెంబర్ 9: కలుషిత నీటి సమస్య పరిష్కరించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు మారేడ్‌పల్లి జల మండలి జీఎం వినోద్‌కుమార్ అన్నారు. అడ్డగుట్ట వెంకట్‌నగర్ ప్రాంతంలో కొన్ని రోజులుగా కలుషిత నీరు సరఫరా అవుతుందని తెలుసుకున్న జీఎం వినోద్ అధికారులతో కలిసి ఆ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా సమస్య తీవ్రతపై ప్రజలు, అధికారులతో ఆయన చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాత పైపులైన్ల వల్ల కలుషిత నీరు సరఫరా అవుతుందని, సమస్యను గుర్తించి పరిష్కరానికి సత్వర చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందొద్దని, కలుషిత నీటి సమస్య పరిష్కారానికి ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండి పనులు పూర్తయ్యే విధంగా తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో డీజీఎం విద్యాసాగర్, సిబ్బంది శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వెంకట్‌నగర్‌లో అధికారులతో మాట్లాడుతున్న జలమండలి జీఎం వినోద్‌కుమార్

ముత్యాలమ్మ ఆలయంలో పునప్రతిష్ఠ వేడుకలు

కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ ఆలయం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

మారేడ్‌పల్లి, డిసెంబర్ 9: సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ ఆలయంలో 'దేవి పంచలోహ విగ్రహ కళాన్యాస సూర్వక పునప్రతిష్ఠ వేడుకలు సోమవారం ప్రారంభం అయ్యాయి. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ.33 లక్షల నిధులతో ఆలయాన్ని విద్యుత్ కాంతులు, రంగులతో ముస్తాబు చేశారు. సోమవారం ఆలయ ఆవరణలో గణపతి పూజలు జరిగాయి. కార్యక్రమానికి భక్తులు హాజరై పూజలు హాజరయ్యారు. ఈనెల 11న అమ్మవారి విగ్రహ పున:ప్రతిష్ఠ పూజ ఉంటుందని నిర్వాహకులు వెల్లడించారు. వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సంధ్య, జిల్లా డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్ వెల్లడించారు. అన్నదాన ఉంటుందన్నారు.

వివిధ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 9: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ ఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈడీ రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్, ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (ఎంఆర్/ఐడీ) మొదటి, రెండు, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈనెల 18 నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

11న ఉదయ్‌నగర్‌లో నామినేషన్లు

అమీర్‌పేట్, డిసెంబర్ 9: సనత్‌నగర్ డివిజన్‌లోని ఉదయ్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘానికి ఈనెల 22న ఎన్నికలు జరుగనుండడంతో ఎన్నికల హడావిడి నెలకొంది. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సాహంగా ఉన్న అభ్యర్థులు ఇప్పటికే తమ వంతు ప్రచారాలను మొదలు పెట్టారు. సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల కమిటీ అధికారులుగా పుర్మాని మల్లారెడ్డి, డి.అనంతరెడ్డి నియమితులయ్యారు. కాలనీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు 11వ తేదీన కాలనీ సంక్షేమ సంఘం కార్యాలయంలో తమ నామినేషన్లు సమర్పించాల్సి ఉంటుందని ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికలు నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిటీ కృషి చేస్తుందని తెలిపారు.

నేడు సీతాఫల్‌మండిలో నిరసన కార్యక్రమం

సికింద్రాబాద్, డిసెంబర్ 9: తెలంగాణ తల్లి నమూనాను మార్చినందుకు నిరసనగా నేడు 10న మంగళవారం ఉదయం 10.30 గంటలకు సీతాఫల్‌మండి అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తామని సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ కోరారు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు ఉదయం 10.30 గంటల వరకు సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు క్యాంపు కార్యాలయం వద్దకు రావాలని ఆమె కోరారు.

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు వర్గీకరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న గోవిందు నరేశ్

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 9: రాజ్యాంగంలో ఎస్సీ రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికనే పొందుపరిచారని, అందుకే జనాభా ప్రాతిపదికన వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేశ్ డిమాండ్ చేశారు. అప్పుడే ఎస్సీల్లోని అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. బౌద్ధనగర్ డివిజన్ పార్సిగుట్టలోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. సమావేశానికి హాజరైన నరేశ్ మాట్లాడుతూ జనాభాకు తగినట్లుగా రిజర్వేషన్లు లభించని, మాదిగ, ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరిగిందని వాపోయారు. సుప్రీం తీర్పునకు అనుగుణంగా వర్గీకరణ చేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు నరసింహ, భిక్షపతి, వెంకటస్వామి, డప్పు మల్లికార్జున్, శ్రీనివాస్, విజయ్, రాజు, విష్ణు, అరుణ్, అజిత్ కళ్యాణ్, శ్రీకిషన్, మహేశ్, రాజీవ్‌ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం

బన్సీలాల్‌పేట్‌లో మొదలైన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు

బన్సీలాల్‌పేట్, డిసెంబర్ 9: బన్సీలాల్‌పేట్‌లోని డి-క్లాస్ అంతర్గత వీధుల్లో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. స్థానికుల అభ్యర్థన మేరకు శిథిలావస్థకు చేరిన పురాతన రోడ్లను తొలగించి, ఎక్కువ కాలం ఉండేలా సీసీ ఏర్పాటుకు ఇటీవల సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ నిధులు మంజూరు చేశారు. సాంకేతిక ప్రక్రియ పూర్తి అయ్యాక, వాటి పనులను మొదలుపెట్టారు. స్థానిక డివిజన్ బీఆర్ఎస్ నాయకులు కె.లక్ష్మిపతి తదితరులు పనులను పరిశీలించారు. తమ బస్తీలో రోడ్ల నిర్మాణానికి అడిగిన వెంటనే నిధులను మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు, సహకరించిన కార్పొరేటర్ కె.హేమలతకు ధన్యవాదాలు తెలిపారు.

పటాన్‌చెరులో అదృశ్యం.. మల్కాజిగిరిలో ప్రత్యక్షం

మల్కాజిగిరి,డిసెంబర్9: పటాన్‌చెరువులో అదృశ్యమైన వృద్ధుడు మల్కాజిగిరిలో ప్రత్యక్షం అయ్యాడు. 108అంబులెన్స్ సిబ్బంది తెలిపిన కథనం ప్రకారం.. మల్కాజిగిరి సర్కిల్ మల్లికార్జున్‌నగర్ రోడ్డు పక్కన అచేతనంగా పడి ఉన్న వృద్ధుడు పడిఉన్నాడని స్థానికులు 108 అంబులెన్స్‌తో పాటు 100కు సమాచారం అందజేశారు. వెంటనే స్పందించిన 108సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చి వృద్ధుడికి సపరిచర్యలుచేసి వివరాలు అడిగారు. నేను పటన్‌చెరువుకు చెందిన పురుషోత్తం అని చెబుతున్నాడు. అంతకంటే ఎక్కువ వివరాలు చెప్పలేకపోతున్నాడు. అనారోగ్యంతో ఉన్న వృద్ధుడిని 108లో గాంధీ దవాఖాను తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్నాడు. పోలీసులు పూర్తి వివరాలు తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. వివరాలు తెలిసిన వారు పోలీసులు సంపదించాలని కోరారు.

పరిపాలనాపరమైన పదవుల నియామకం

ప్రొ.లింగప్పకు నియామక పత్రం అందజేస్తున్న ఓయూ వీసీ

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 9: ఓయూలో పలు పరిపాలనా పరమైన పదవుల నియామకాన్ని చేపట్టారు. ఓయూ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా ప్రొఫెసర్ లింగప్ప, సెంటర్ ఫర్ మైక్రోబియల్ అండ్ ఫర్మంటేషన్ టెక్నాలజీ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ భీమా, జాయింట్ డైరెక్టర్‌గా డాక్టర్ హమీదాబీ, సెంటర్ ఫర్ బయోడైవర్సిటీ అండ్ కన్జర్వేషన్ స్టడీస్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ శ్రీనివాసులు, జాయింట్ డైరెక్టర్‌గా డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, సెంటర్ ఫర్ ప్రోడక్ట్ డిజైన్ డెవలప్‌మెంట్ అండ్ అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ శివరామకృష్ణ, సెంటర్ ఫర్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ పీవీ సుధ, సైబర్ సెక్యూరిటీ అండ్ సైబర్ లా డైరెక్టర్‌గా ప్రొఫెసర్ శ్యామల, రూసా 2.0 కోఆర్డినేటర్‌గా డాక్టర్ అనుపమ, సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ డైరెక్టర్‌గా డాక్టర్ రామ్ షెఫర్డ్ నియమితులయ్యారు. ఈ మేరకు వారికి ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం.కుమార్ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

మారేడ్‌పల్లి, డిసెంబర్ 9: రైల్లో ఓ వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందిన సంఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణ ఎక్స్‌ప్రెస్ రైలు సోమవారం ఉదయం 6:05 గంటలకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లోని 6వ నంబర్ ప్లాట్ ఫారానికి చేరుకుంది. బోగీల్లో ఓ వ్యక్తి అపస్మారకస్థితిలో పడి ఉండడంతో వెంటనే రైల్వే పోలీసు సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని 108 అంబులెన్స్ సిబ్బందిని రప్పించారు. సిబ్బంది అతన్ని పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. అయితే మృతుడి జేబులో దొరిగిన ఆధార్ కార్డు ఆధారంగా బీహార్ రాష్ట్రం, నలంద జిల్లాకు చెందిన ఉమేశ్‌కుమార్ అని ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చూరీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నాం

స్థానికులతో కలిసి సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ హేమ

మెట్టుగూడలో అధికారులతో కలిసి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్, డిసెంబర్ 9: అధికారులతో కలిసి సమస్యలు పరిష్కరిస్తున్నామని సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ అన్నారు. మెట్టుగూడ రైల్వే క్వార్టర్స్ నుంచి మురుగు ఎక్కువగా ప్రవహించడంతో పాటు డ్రైనేజీ ఓవర్ ఫ్లోపై స్థానికుల ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ హేమ అధికారులతో కలిసి పరిశీలించారు. సమస్య పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. త్వరగా సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ మేనేజర్ కుషాల్ పాల్గొన్నారు.

సీసీ పనుల పరిశీలన

వారాసిగూడ ఎస్‌బీఐ బ్యాంక్ ఏటీఎం పక్క లైన్‌లో సీసీరోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ హేమ పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ రూ.14 లక్షల వ్యయంతో చేపట్టినట్లు తెలిపారు. త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. బీఆర్ఎస్ హయాంలో పనులు మంజూరు అయ్యాయని అన్నారు. అయితే ఎన్నికల కోడ్ నేపథ్యం, వర్షాకాలం మూలంగా సీసీ పనుల్లో జాప్యం కలిగిందని తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ ఎంసీ ఏఈ కౌశిక్, బీఆర్ఎస్ నాయకులు జాకీర్, అజ్గర్ తదితరులు పాల్గొన్నారు.

సమాజాన్ని నడిపే బాధ్యత న్యాయవాదులదే

స్నాతకోత్సవంలో పట్టాలను అందజేస్తున్న జ్యుడీషియల్ అకాడమీ మాజీ డైరెక్టర్ రాజేందర్, తదితరులు

చిక్కడపల్లి, డిసెంబర్ 9: బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో సోమవారం స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లా డీన్ ప్రొఫెసర్ బి.విజయలక్ష్మి తెలంగాణ జ్యుడీషియల్ అకాడమీ మాజీ డైరెక్టర్ మంగారి రాజేందర్ హాజరై ఎల్ఎల్ఎం, ఎల్ఎల్బీ పూర్తిచేసుకున్న విద్యార్థులకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ న్యాయవృత్తి చాలా ఉన్నతమైనదని అన్నారు. సమాజాన్ని అద్భుదమైన దారిలో నడిపే బాధ్యత యువ న్యాయవాదులపై ఉందన్నారు. సమావేశంలో కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ విష్ణుప్రియ, ప్రియా అయ్యంగార్, లా కళాశాల ప్రిన్సిపాల్, డి.సృజన, సంయుక్త కార్యదర్శి పీవీ రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 9: చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన ఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. జాతీయ రహదారి ఎదులాబాద్ అండర్ పాస్ రోడ్డులో గతనెల 30న రాత్రి యాదాద్రి జిల్లా బీబీనగర్ మండలం వెంకిర్యాలకు చెందిన తంబాలి నవీన్‌కుమార్(25) అతని మిత్రుడు సాయిచరణ్ బైక్‌పై వెళుతున్నారు. ఎదురుగా అతి వేగంగా వచ్చిన కారు బైక్‌ను ఢీకొట్టింది. దీంతో ఇద్దరికి గాయాలయ్యాయి. ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ తంబాలి నవీన్‌కుమార్ సోమవారం మృతి చెందాడు.

హెబ్రోను చర్చి ప్రతిష్ట దిగజార్చితే చర్యలు



చిక్కడపల్లి, డిసెంబర్ 9: హెబ్రోను చర్చి విషయంలో కోర్టు వివాదాల కారణంగా సొసైటీ, ట్రస్ట్ ఇరువర్గాల మధ్య కొన్నేండ్లుగా ఉన్న విభేదాలను పక్కకు పెట్టి సఖ్యతతో చర్చిని నిర్వహించాలని తీర్మానించినట్లు సొసైటీ అధికారి ఆర్.వీరాచారి, ట్రస్ట్ అధికార ప్రతినిధి ఎం.ఇమ్మానియేల్ తెలిపారు. సోమవారం అశోక్‌నగర్ చౌరస్తాలో తన కార్యాయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరాచారి మాట్లాడారు. చర్చి ప్రతిష్టను దిగజార్చేలా వ్యవహరిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తప్పుడు ప్రచారాలను ఖండించారు. చర్చికి తెలంగాణ, ఏపీల్లో దాదాపు 20వేల చర్చిలు ఉన్నాయని తెలిపారు. సంబంధం లేదని వారు నిజానిజాలు తెలుసుకోకుండా మాట్లాడొద్దని కోరారు. ఇతర చర్చిల వారు జ్యోకం చేసుకోవండ సరికాదన్నారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను భేఖాతరు చేస్తూ కొందరు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పోలీసులు కోర్టు ఉత్తర్వులను అమలయ్యేటట్టు చూడాలని కోరారు.

కమిషనర్‌గా దివ్యాంగులనే నియమించాలి

చిక్కడపల్లి, డిసెంబర్ 9: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర దివ్యాంగుల కమిషనర్, డైరెక్టర్‌ను దివ్యాంగులనే నియమించాలని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ డెఫ్ (డీఎస్‌డీ) రాష్ట్ర అధ్యక్షుడు వల్లభనేని ప్రసాద్ డిమాండ్ చేశారు. బాగ్‌లింగంపల్లిలోని డీఎస్‌డీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దివ్యాంగుల జనాభా 20 లక్షలకు పైగా ఉందన్నారు. హక్కుల సాధనకు వికలాంగుల, సకలాంగులను సమాన స్థాయిలో ఆర్‌పీఓడబ్ల్యూ 2016 చట్టం అమలు చేయకపోవడం అన్యాయమని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కమిషనర్, డైరెక్టర్లు, 33 జిల్లా సంక్షేమ శాఖ అధికారులుగా దివ్యాంగులను నియమించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో డీఎస్‌డీ కార్యదర్శి వి.భారతి, ఉపాధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్ పాల్గొన్నారు.

సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

చిక్కడపల్లి, డిసెంబర్ 9: పద్మశాలి కార్పొరేషన్‌కు పాలవర్గాన్ని పూర్తిస్థాయిలో నియమించి, రూ.2500 కోట్లు కేటాయించాలని చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు చిక్కా దేవదాసు ప్రభుత్వాన్ని కోరారు. చేనేత సహకార సంఘాలకు 11 ఏండ్లుగా ఎన్నికలు నిర్వహించకుండా టెస్కోకు పాలన వర్గాన్ని నియమించకుండా కాలయాపన చేయడం వల్ల సహకార సంఘాలు దెబ్బతిన్నాయని తెలిపారు. సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని అన్నారు.

IN THE COURT OF HON'BLE IX ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT L.B.NAGAR
I.A.NO. 26 OF 2023
in
O.S.NO. 544 OF 2022

Between:
Smt. G. Pentamma ...Petitioner / Plaintiff
And
Malgari Vishnuvardhan Reddy And others ...Respondents / Defendants

To
R7. Mr. Athaluri Veeranjaneya Prasad, S/o. Late A.Ankineedu, Aged 50 years, Occ: Business, R/o. Flat No. 205, H.No. 1-11-239, Sri Vishnu Srivatsa Mansion, Shyamlal Building, Begumpet, Hyderabad.
Proposed Respondent No. 7 / Proposed Defendant No. 7

Please take notice that, petitioner herein has filed OS.No. 544 of 2022 on the file of Hon'ble IX Addl. District Judge, Ranga Reddy District at L.B.Nagar, wherein IA No. 26 of 2023 filed seeking to implead you as party defendant No. 7. The Hon'ble Court passed orders granting permission for substitute service of notices on the proposed respondent No. 7. As such you i.e., proposed respondent No. 7 is hereby intimated to appear before the Hon'ble IX Addl. District Judge, Ranga Reddy District at L.B.Nagar on 23-12-2024 in connection with IA.No. 26/2023 in OS.No. 544/2022 at 10.30 A.M. either personally or through advocate.

(AS PER THE ORDERS OF THE HON'BLE COURT)
M.V. HANUMANTHA RAO,
K.SEETHARAMA RAO, Advocates
1-3-183/40/68/C/2, Gandhinagar, Hyderabad-80, **9948130900.**